
For Private Circulation Only


సంచిక 4, సంపుటి 3 మే 2011

India ECHOES
ONE WORLD ONE HUMANITY

శ్రీ రామ చంద్ర మిషన్®

# పంజాబ్ పర్యటన





## చండీగఢ్

ఫబ్రవరి 27న మాస్టర్ ఢిల్లీ నుండి ప్రయాణమయ్యారు. మార్గంలో కర్నాల్ వద్ద కొంత సేపు ఆగి, అక్కడ ఆతృతతో ఎదురుచూస్తున్న అభ్యాసులను కొందరిని కలిసారు. చండీగఢ్ చేరగానే ఒక వందమంది అభ్యాసులు, పిల్లలతో సహా స్వాగతం పలికారు. ఆరు గంటలు కారులో ప్రయాణం చేసి వచ్చినా కూడా అక్కడికి చేరగానే ఒక సోదరుడి ఇంటి గృహప్రవేశం చేసారు. అక్కడ సత్సంగ్ కూడా నిర్వహించారు.

ఫబ్రవరి 28 న, ఆ తరువాతి రోజూ కూడా ఉదయాన్నే బయటకు వచ్చి కూర్చొని ఒక గంట సేపు అభ్యాసులతో గడిపారు. వారి ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. వారితో ముఖాముఖి ఎప్పటిలాగే వారి చతురోక్తులతోనూ, వారి విజ్ఞతతో నిండిన వాక్యాలతోనూ చక్కగా సాగింది.

## లుధియాణా

మాస్టర్ మార్చి 1 న రాగానే అభ్యాసులతో ముఖాముఖి అయి, ఆ తరువాత సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాతి రోజున సత్సంగ్ నిర్వహించిన తరువాత ఆశ్రమం కోసం కేటాయించిన స్థలాన్ని సందర్శించారు. అక్కడ ఆశ్రమానికై శంకుస్థాపన కూడా చేసారు. ఆ తరువాత పంజాబ్ అంటే తన ప్రత్యేకమైన అభిమానాన్ని చాటుతూ ఒక ప్రసంగం చేసారు. కొన్ని పంజాబీ పదాల ప్రయోగం కూడా చేసారు. ఎవరైతే ఆశ్రమానికి రారో వారిని ఉద్దేశించి "తుస్సీ బేవకూఫ్" (నువ్వు మూర్ఖుడివి) అన్నారు. ఆ తరువాత "నాల్ ఆజా" (వచ్చి నాలో చేరు) అని కూడా జోడించారు. ఆయన మాట్లాడిన విషయాల్లో కొన్ని ఇలా ఉన్నాయి

✍ మాస్టర్ ఎందుకు మళ్ళీ మళ్ళీ వస్తూంటారో అభ్యాసులు ఆత్మావలోకనం చేసుకోవాలి. ఏమిటి ఉద్దేశ్యం?

✍ ఒక మార్గాన్ని అనుసరించాలంటే మరో మార్గాన్ని విడనాడాలి. తడిగా ఉండకుండా ఉండటం, ఈదగలగటం రెండూ ఒకేసారి సాధ్యపడవు; భూమీద ఉండటం, గాలిలో ఎగరటం, రెండూ ఒకేసారి జరుగవు. మనం మరొక స్థితిని పొందాలంటే ఒక స్థితిని విడిచిపెట్టాలి.

✍ మతంలో భగవంతుడు లేడు. ఇది సత్యం.

✍ ఇతరులకోసం ప్రార్థన అంగీకరించదగ్గదే కాని తన కోసమే ప్రార్థించటం యాచనే అవుతుంది.మాస్టర్ భోజన సమయానికి తిరిగి చండీగఢ్ వెళ్ళిపోయారు.

## చండీగఢ్

మార్చి 3 వ తేదీన మాస్టర్ టాగూర్ థియేటర్‌లో సత్సంగ్ నిర్వహించారు. జోన్ అంతటి నుండీ వచ్చిన సుమారు సుమారు 600 మంది అభ్యాసులు అక్కడ సమావేశమయ్యారు. తమ ప్రియతమ గురుదేవులతో ఉన్నందుకు వారు చాలా ఆనందించారు. సోదరులు, సత్బీర్, హర్భజన్‌లు సంక్షిప్తంగా కొన్ని ప్రసంగాలు చేసారు. దాని తరువాత సోదరులు గురుప్రీత్ భజనలు ఆలపించారు. ఆ మరుసటి రోజు అభ్యాసులు ఆశ్చర్యపడేలా ఒక గంటసేపు బయట ఎండలో కూర్చున్నారు. అభ్యాసుల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. మరల సాయంకాలం బయటకు వచ్చి సత్సంగ్ నిర్వహించారు.

5 వ తేదీన ఉదయాన్నే త్వరగా బ్రేక్‌ఫాస్ట్ ముగించుకుని ఢిల్లీ పయనమయ్యారు. తమ ప్రియతమ మాస్టర్ తిరిగి త్వరలోనే మరల రావాలని కోరుతూ వీడ్కోలు పలకటానికి చాలా మంది అభ్యాసులు అక్కడ సమావేశమయ్యారు. ఢిల్లీకి వెళ్ళే ముందు దారిలో కర్నాల్‌లో ఆగి అక్కడ సత్సంగ నిర్వహించారు.









మాస్టర్ పర్యటనలో వారు పలికిన, విజ్ఞతతో నిండిన, కొన్ని వాక్కులు:

- తీరని కోరికల వల్ల కోపం పుడుతుంది; ఇది మనసును మబ్బుల్లా కమ్మేసి ఆలోచించనీయకుండా చేస్తుంది, తద్వారా ఆత్మవినాశనానికి దారి తీస్తుంది.
- సంతోషం అనేది ఒక మానసిక స్థితి, దానికి బాహ్య ప్రపంచంతో సంబంధం ఉండదు.
- నమ్మకం మనసును తెరుస్తుంది, దురభిమానం మూసేస్తుంది.
- ప్రేమ అనేది హృదయం నుండి అనంతత్వం వరకూ ఉన్న వన్–వే మార్గం.
- నిజమైన వివాహం అంటే, ఎన్నో జన్మల తరువాత తన ఆత్మ–సఖుని కనుగొనే ప్రక్రియ పరిసమాప్తి కావడమే.
- ప్రేమతో ఏమి చేసినా అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయి.
- మన సంకల్పబలాన్ని ఏ విధంగా వినియోగించాలన్న ప్రశ్నకు సమాధానమిస్తూ మాస్టర్ ఇలా అన్నారు, "మీరు వినియోగించటం మొదలుపెడితే మీకు తేడా తెలుస్తుంది. సంకల్పం తగినంత బలంగా లేకపోతే కోరిక జయిస్తుంది. క్రమశిక్షణ అనేది సంకల్పాన్ని, కోరికనీ సమతుల్యం చేస్తుంది. సంకల్పం అనేది హృదయంలో నుండి వచ్చేది, బుద్ధి నుండి కాదు. మనం ఎప్పుడూ అపాయంలోనే ఉంటాం, ఎందుకంటే సంకల్పానికి దిశ ఉండదు. దీనికి దిశను ఏర్పరచేది నిర్మలీకరణ."

## రాయ్‌పూర్

రాయ్‌పూర్ విమానాశ్రయంలో సాయంకాలం 7:40 నిమిషాలకు మాస్టర్‌కు అక్కడి ఆనందోత్సాహాలతో ఉన్న అభ్యాసులు స్వాగతం పలికారు. రాగానే క్రొత్తగా నిర్మించిన యోగాశ్రమానికి పెళ్ళారు.

ఆశ్రమాన్ని చేరుకోగానే మాస్టరుకు చక్కని క్రమశిక్షణాప్రేమలతో కూడిన అభ్యాసుల ఘన స్వాగతం లభించింది. రాత్రి 10 గంటలకు తన కార్యాలయం నుండి బయటకు వచ్చి ఒక అరగంటసేపు అభ్యాసులతో కూర్చున్నారు. 8 వ తేదీ ఉదయం 8 గంటలకు తాత్కాలిక ధ్యాన మందిరానికి పెళ్ళి అక్కడ 8.30 గంటలకు సత్సంగ్ నిర్వహించారు. సత్సంగ్ తరువాత గోల్ఫ్ కార్ట్‌లో ఆశ్రమం అంతా తిరిగి అక్కడ జరిగిన పనికి సంతోషించారు.

ఛత్తీస్‌గఢ్ అభ్యాసులకు, దాన్ని ఆనుకుని ఉన్న కొన్ని రాష్ట్రాల నుండి వచ్చిన సుమారు 2000 అభ్యాసులకు మార్చి 9 వ తేదీ, చాలా రోజులుగా పేచి ఉన్న రోజు. మాస్టర్ 9600 చదరపు గజాల ధ్యాన మందిరం యొక్క ప్రారంభోత్సవ ఫలకాన్ని ఆవిష్కరించారు. నిర్మాణంలోని నాణ్యత, సూక్ష్మమైన వివరాలు కూడా స్పష్టంగా ఉండటం ఈ మందిర నిర్మాణ ప్రత్యేకత. సత్సంగ్ తరువాత మాస్టర్ పలికిన పలుకులు:

- ఆధ్యాత్మిక బీజాన్ని నాటే ఏకైక పద్ధతి, సహజ మార్గ పద్ధతి మాత్రమే.
- అభ్యాసుల సంఖ్య నాణ్యతతో సహా పెరగాలి.
- ధ్యాన మందిరం కేవలం ధ్యానం కోసమే నిర్దేశించినది. ఇక్కడ ఈ ప్రాంగణంలో జనం తమ మతపరమైన ఆచారాలను ఆచరించకూడదు.

మాస్టర్ సుమారు 100 మంది సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లను కలిసి ఆనందించారు. భవిష్యత్తులో కొన్ని బెటాలియన్లు పళంగా చేరాలని కాంక్షించారు.

సాయంకాలం సత్సంగ్ తరువాత పిల్లలచే చిన్న సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించబడింది. సాయంకాల సత్సంగ జరుగుతూండగా, మాస్టర్ తన కాటేజీ బయట కూర్చొని సుమారు 80 మంది వాలంటీర్ల సేవలను గుర్తిస్తూ వారికి ఒక్కొక్కరికీ ఒక్కొక్క పెండి నాణెం బహూకరించారు. తన ఆరోగ్యం సహకరించనప్పటికీ మాస్టర్ చాలా ఉత్సాహంగా అభ్యాసులతో గడిపారు.







మార్చి 10 వ తేదీన ఉదయం 7.30 గంటలకు మాస్టర్ నిర్వహించవలసిన సత్సంగ్ 7.05 కే నిర్వహించారు. ఆ తరువాత 10 గంటలకు ఒక అభ్యాసీ సోదరుని ఇంటికి వెళ్ళారు. అక్కడి నుండి మధ్యాహ్నం విమానం ఎక్కి హైదరాబాదు వెళ్ళటానికి విమానాశ్రయం చేరుకున్నారు.

## హైదరాబాదు

విమానాశ్రయంలో అభ్యాసులు ఆనందోత్సాహాలతో స్వాగతం పలుకగా మాస్టర్ హైదరాబాదు విమానాశ్రయానికి మధ్యాహ్నం 1.45 కు చేరుకున్నారు. జోనల్ ఆశ్రమానికి వెళ్ళే దారిలో కొన్ని రాజకీయ నిరసన-కార్యక్రమాలుండటం వల్ల, మాస్టర్ విమానాశ్రయానికి దగ్గరలో ఉన్న ఒక అభ్యాసీ సోదరుని ఇంటికి బయల్దేరారు. కొంత సేపు విశ్రాంతి తీసుకున్న తరువాత కాన్హా శాంతి వనం ప్రాజెక్టు వివరాలను పరిశీలించారు. ఆ తరువాత అక్కడున్న అభ్యాసులకు ఒక సిట్టింగ్ యిచ్చారు.

మరుసటి రోజు కూడా మాస్టర్ ఆ ప్రాజెక్ట్ రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలిస్తూ సమయాన్ని గడిపారు. ముఖ్యంగా అనుకున్న ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియలోని మొదటి ఘట్టం పూర్తయినందుకు చాలా సంతోషించారు.

మార్చి 12 వ తేదీన మాస్టర్ జోనల్ ఆశ్రమం చేరుకున్నారు. అక్కడ కొన్ని వేల మంది అభ్యాసులు చక్కగా క్రమశిక్షణతో మాస్టర్ కార్యాలయం వరకూ బారులు దీరి స్వాగతం పలికారు. అది చూసి మాస్టర్ "అద్భుతమైన క్రమశిక్షణ, చూడటానికెంత బాగుందో!" అన్నారు. క్రొత్తగా తగినంత ఎత్తులో నిర్మించిన ర్యాంప్ దాకా నడిచి తన కాటేజీలోకి ప్రవేశించారు. వెంటనే తన కార్యాలయాన్ని, కాన్ఫెరెన్స్ హాలును చూసుకున్నారు. మాస్టర్ ఉదయమూ, సాయంకాలమూ



కూడా సత్సంగ్‌లు నిర్వహించారు. సుమారు 5000 మంది అభ్యాసులు పాల్గొన్నారు. ఒక అభ్యాసీ మాస్టర్ మీ గడ్డం చాలా బాగుంది అని అన్నప్పుడు, వెంటనే మాస్టర్, దాని వెనుక ఉన్న ముఖం ఇంకా అందంగా ఉంటుందన్నారు. మాస్టర్ ఈ పర్యటన అంతా కూడా చక్కని ఆరోగ్యంతోనూ, ఉత్సాహంతోనూ ఉన్నట్లు కనిపించారు.

కాటేజీ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంచారు. ద్వారాలు తెరచి ఉంచాలన్న ఆలోచనే సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అభ్యాసులకు,తమ ప్రియతమ గురుదేవులను సందర్శనం కోసం తపించే హృదయాలకు సేద తీర్చినట్లయింది.మాస్టర్ తన పడకగది బయట వరాండాలో కూర్చున్నప్పుడు వారికి నిజంగానే మాస్టరును దర్శించుకునే చక్కటి అవకాశం అందరికీ లభించింది.

మార్చి 13 న మాస్టర్ ధ్యాన మందిరానికి బయల్దేరుతూ ఉండగా, కిచెన్ వలంటీర్లు మాస్టరుకు నమస్కరించారు. మాస్టర్ వారితో మాట్లాడుతూ భోజనంలో తప్పక ఉండవలసినది ప్రేమ అని వారికి గుర్తు చేసారు. మాస్టర్ సంపూర్ణంగా నిండిన ధ్యానమందిరంలో, సుమారు 6000 మంది అభ్యాసులకు పైగా ఉన్న అభ్యాసులకు సత్సంగ్ నిర్వహించారు. మధ్యాహ్నం ఒక గంట సేపు మాస్టర్ పిల్లలతో గడిపారు. సాధకుడి సంధిగ్ధావస్థను, సహజ మార్గ బోధనల మార్గదర్శకత్వాన్ని ప్రతిబింబిస్తూ అభ్యాసీ యువత చేసిన నృత్య-నాటిక ఒకటి సత్సంగ్ తరువాత ప్రదర్శించటం జరిగింది. మాస్టర్ ఈ కార్యక్రమాన్ని సి.సి. టి.వీ. ద్వారా తన గదిలోనే ఉండి వీక్షిస్తూ చాలా ఆనందించారు.

మార్చి 14 న ఉదయం 7.30 గంటలకు మాస్టర్ సత్సంగ్ నిర్వహించారు. సత్సంగ్ తరువాత మాస్టర్ శీలనిర్మాణాన్ని బలోపేతం చెయ్యవలసిన అవసరాన్నీ, లోపలున్న వెలుగును కనబరచే ప్రయత్నం యొక్క అవసరాన్నీ









నొక్కి చెప్తూ ఒక సందేశాన్ని యిచ్చారు. ఆ తరువాత మాస్టర్ మధ్యాహ్నం 1.45 కి విమానాశ్రయానికి బయల్దేరారు.

## చెన్నై: మాస్టర్ తన యింటికి తిరిగి రాక

మాస్టర్ హైదరాబాదు నుండి యించుమించు నెలన్నర కాలం తరువాత మార్చి 14 న తిరిగి తన యింటికి చేరుకున్నారు. అభ్యాసులు చాలా కాలం తరువాత, మాస్టరును చూడటానికి విమానాశ్రయానికి ఎంతో ఆనందోత్సాహాలతో వచ్చారు. మాస్టర్ నేరుగా "గాయత్రి" వెళ్ళిపోయారు. అక్కడ ఒక వారం ఉండి విశ్రాంతి తీసుకుని, సాయంకాల సమయాల్లో అభ్యాసులను కలిసేవారు. అప్పుడప్పుడు సత్సంగ్‌లు నిర్వహించడం లేకపోతే కేవలం మాట్లాడటం చేసారు.అప్పటి నుండి తన సమయాన్ని "గాయత్రి"–ఆశ్రమాల మధ్య విభజించుకుని గడిపారు.ఆయన కాస్త విశ్రాంతి తీసుకోగలిగారు, అప్పుడప్పుడు బీచ్‌లో అభ్యాసులతో గడిపేవారు.తన సంస్థ యొక్క నియంత్రణా వ్యవహారాలు, ఈ–మెయిల్స్ వ్రాయడాలు, క్రొత్త ప్రిఫెక్టులను తయారు చెయ్యడం వంటి ఎప్పుడూ ఉండే కార్యక్రమాలు తమ తీరులో ఎప్పటిలాగే కొనసాగిస్తూనే ఉన్నారు.

## మణపాక్కం ఆశ్రమంలో విపరీతమైన అభ్యాసుల తాకిడి

ముంబై కేంద్రం నుండి సుమారు 500 మంది అభ్యాసుల సమూహం మణపాక్కం ఆశ్రమానికి వచ్చి నాలుగు రోజులున్నారు. వారికి మాస్టర్ నిత్యం సత్సంగ్‌లు నిర్వహించారు. కొంత మంది ప్రిఫెక్టులను, కార్యనిర్వాహకులనూ ఆహ్వానించగా, అభ్యాసులకు పరస్పర సంభాషణను ప్రోత్సహించే విధంగా ఈ సమావేశం ఒక సెమినార్‌గా పరిణమించడం జరిగింది. వాళ్ళు మాస్టర్ కోసం ఒక ప్రత్యేకమైన కేక్ కూడా కోసి, ఆ సాయంకాలం ఒక చిన్న కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. మాస్టర్ వీటన్నిటినీ చూసి ఆనందించారు. దేశంలోని ఇతర కేంద్రాల నుండి, దూరం నుండి, దగ్గర నుండి అభ్యాసుల గుంపులు తండోపతండాలుగా మణపాక్కం రావడం మొదలెట్టారు. కేవలం గడచిన ఒక్క నెలలోనే మాస్టర్‌తో కలిసి ఉండటానికి సుమారు 3300 మంది అభ్యాసులు వచ్చి వెళ్ళారు.ఏప్రియల్ 10వ తేదీన ఎనిమిది వివాహాలను మాస్టర్ జరిపించారు.ఆయనకు కాళ్ళల్లో నొప్పి ఉన్నా కూడా,వివాహాలు జరుగుతున్నంత సేపూ కూడా మాస్టర్ నిలబడే ఉన్నారు.

## మాస్టర్ పండించిన పంట

మాస్టర్ లాలాజీ ఒమేగా ఇంటర్నేషనల్ స్కూలు విద్యార్థులతో సమయం గడపటమే గాక వారిపై తమ దృష్టిని కూడా సారించడం జరిగింది. సుమారు అరపై మంది ధ్యానం ప్రారంభించగా, కొంతమంది పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సులో ఉన్నవారికి మాస్టర్ ప్రత్యేక అనుమతిని ఇవ్వడం జరిగింది. ఆశ్రమంలో ముందు వరుసలో వాళ్ళు కనిపించి కనువిందు చేసారు. ఒక సాయంకాలం వారికి మాస్టర్ తన కాటేజీలో ఒక సిట్టింగ్ యిచ్చి, వారితో భోజనం కూడా చేసారు. సంతృప్తిని కలిగించిన ఈ అభివృద్ధిపై వ్యాఖ్యానిస్తూ, "నేనిప్పుడు పంట చేతికి వచ్చిన రైతు స్థితిలో ఉన్నాను. నేను ఈ పిల్లలపై కొంతకాలంగా పనిచేస్తూ ఉన్నాను. అది నా ప్రాధాన్యత. నాకు విద్య, తదితర విషయాలతో సంబంధం లేదు" అన్నారు. అధ్యాపకుల పాత్రను వివరిస్తూ ఇలా అన్నారు, "అధ్యాపకుడనేవాడు పిల్లలు తాను చెప్పున్నది జీర్ణం అయ్యేలా చూడగలిగేవాడు, అంతే గాని కేవలం తాను ఇస్తున్నదాని మీదే మనసు నిలపేవాడు కాదు. మంచి అధ్యాపకుడు విద్యార్థుల్లో ఆశ్చర్యం కలిగించే విధంగానూ, ఉత్సాహం కలిగే విధంగానూ బోధిస్తాడు.

## దక్షిణాది జోన్లకు ఐ.ఎస్.టి.పి. కార్యక్రమాలు

ఏప్రియల్ 16 న మాస్టర్ ఇండియన్ స్కాలర్‌షిప్ ట్రయినింగ్ ప్రోగ్రాం (ఐ.ఎస్.టి.పి.) కార్యక్రమాన్ని ప్రారంభించారు. దక్షిణాది రాష్ట్రాల నుండి పాల్గొనటానికి వచ్చిన 59 మంది అభ్యాసులనుద్దేశించి ప్రసంగించారు. మాస్టర్ జ్ఞానం యొక్క పరిమితుల గురించి, ఈ జీవితానికి ఆవల ఉన్నదాని గురించిన అజ్ఞానం, సహజ మార్గంలో ఏ విధంగా సర్వం ప్రాణాహుతి ద్వారా ప్రసరింపబడతాయో చెప్పడం జరిగింది. ప్రాపంచిక జీవనం కష్టాలతో నిండినది, గతంలోని మహాత్ములందరూ కూడా ఈ కష్టాలనూ, కడగండ్లనూ తప్పించుకోలేకపోయారు.





# ప్రకటనలు

## క్రొత్త నియామకాలు

విజయ్ కుమార్ అగ్రవాల్
భటిండా సెంటర్

మేజర్ జెనరల్ ఆనంద్ నారయణ్ ముద్రే
సి.ఐ.సి. జబల్పూర్ సెంటర్

సందీప్ ప్రధాన్
సి.ఐ.సి. గ్వాలియర్ సెంటర్

## సత్ఖోల్ కు డాక్టర్ వలంటీర్లు

సత్ఖోల్ మెడికల్ సెంటర్‌కు అభ్యాసీ డాక్టర్ల రిజిస్ట్రేషన్ జూలై 2011 నుండి డిశంబరు 2011 వరకూ తెరువబడి ఉంటుంది. మీ సంసిద్ధతను సాధ్యమైనంత త్వరగా పంపించగలరు. వలంటీరు సేవ చేసే వ్యవధి 15 రోజులు
మరిన్ని వివరాల కొరకు సంప్రదించండి:
డా|| సి. కె. ప్రసన్న కుమార్
రెసిడెంట్ ఫిజీషియన్
మెడికల్ సెంటర్
సత్ఖోల్

## మాస్టర్ 85 వ జన్మదినోత్సవ పేడుకలకు రిజిస్ట్రేషన్

తిరుప్పూర్, ఇండియాలో జరిగే పూజ్య గురుదేవుల 85 వ జన్మదినోత్సవ పేడుకలకు రిజిస్ట్రేషన్ ప్రస్తుతం తెరువబడి ఉన్నది. ఇండియాలో ఉండే అభ్యాసులు తమ తమ కేంద్రాల్లో నమోదు చేసుకోగలరు. రిజిస్ట్రేషన్ ఫారమ్ యొక్క ప్రతి ఇక్కడ జత చేయడమైనది. రిజిస్ట్రేషన్ ఫారం పెబ్‌సైట్ నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.


విదేశీ అభ్యాసులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చును. ఇతర వివరాలు పెబ్‌సైట్‌లో ప్రచురితమై ఉన్నవి.

రెజిస్టర్ చేసుకునే ముందు అభ్యాసీలు, హెల్త్ అండ్ ట్రావెల్ అడ్వైజరీ చదువుకోవాలని విన్నపం. వివరాలు ఈ క్రింది పెబ్‌సైట్‌లో పొందగలరు:
http://www.sahajmarg,org/july-24-celebrations/2011


## విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వర్ల్డ్ – అ థర్డ్ రెవిలేషన్

మాస్టర్ అనుమతితో మార్చి 28 నుండి, "ఎ విస్పర్ ఎ డే" చందాదారులందరూ కూడా, ఈ శ్రేణిలో చివరిగా ప్రచురించిన గ్రంథం అయిన విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వర్ల్డ్ – ఎ థర్డ్ రెవిలేషన్‌లోని సందేశాలను అందుకోవడం ప్రారంభిస్తారు. ఈ నిత్యం ఉండే ఈ-మెయిల్ సర్వీస్ లో గనుక సభ్యత్వం లేకపోతే, సభ్యులు కాదలచుకున్నవారు, ఈ క్రింది పెబ్‌సైట్‌కు పెళ్ళి నమోదుచేసుకోవచ్చును.
http://www.sahajmarg.org/literature/newsletters


# క్రొత్త ప్రచురణలు





హార్ట్ స్పీక్ 2007
తెలుగు





హార్ట్ స్పీక్ 2010
ఇంగ్లీష్





మై మాస్టర్
తెలుగు, నేపాలీ, కన్నడ




వాయిస్ రియల్
మళయాళం




రియాలిటీ అట్ డాన్
పంజాబీ




కాన్‌స్టెంట్ రిమెంబ్‌రెన్స్
ఏప్రిల్ 2011





స్పార్క్ కలెక్టర్ –II
ఇంగ్లీష్




క్యారక్టర్ ఫార్మేషన్
ఎమ్.పి.3 ఇంగ్లీష్

# గతంలోకి...

ఏప్రిల్ 6 నుండి 23, 1977 వరకూ మలేశియా, సింగపూర్ దేశాలలో జరిగిన విదేశీ పర్యటనలలో బాబూజీతోపాటు మాస్టరు కూడా తోడుగా వెళ్ళారు. ఏప్రిల్ 30 న మదురైలో, బాబూజీ 78 వ జన్మదినోత్సవాలు ఈ పర్యటనకు కొనసాగింపుగా జరిగాయి. ఈ ఉత్సవాలను వివరిస్తూ మాస్టరు వ్రాసుకున్న డైరీలో (వారి అడుగు జాడల్లో) నుండి కొన్ని సంబతులు:



### 30 ఏప్రిల్, 1977, శనివారం

నేను తళ్ళాకుళం నుండి ఒకటిన్నర కిలోమీటర్ దూరంలో ఉన్న 'పెరియార్ మాలిగాయ్'కు వాలంజీ మ్యాన్షన్ నుండి అక్కడ ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయో లేదో చూడటానికి బయల్దేరాను. ఈరోజు మాస్టర్ ఢబ్బైతొమ్మిదవ జన్మదినోత్సవం. జాతీయ స్థాయిలో జరిగే ఈ ఉత్సవాలు ఇక్కడ జరగటం మదురై కేంద్రం అదృష్టం.

ఉదయం 9.30 – మాస్టర్ కొద్ది నిమిషాలు ముందుగానే విచ్చేసారు. వారి కోసమే అక్కడ అప్పటికే ఉదయం 8 గంటల నుండే సమావేశమై వేచి యున్న వేయి మంది అభ్యాసులు వారికి ఘనస్వాగతం పలికారు. మాస్టర్ ఇరవై నిమిషాల సేపు సత్సంగ్ నిర్వహించారు. ఇంత ప్రొద్దున్నే అయినా కూడా, ఇక్కడ చాలా వేడిగా ఉంది. బాబూజీ ఆసీనులై ఉన్న ఎత్తైన వేదికకు ఇరుప్రక్కలా టేబుల్ ఫ్యాన్లు తిరుగుతున్నాయి. అయినా ఆయనకు సుఖంగా లేకపోవడం గమనించాను. ప్రాణాహుతి చాలా సున్నితంగానూ, మెత్తగానూ అనిపించింది.

సత్సంగ్ తరువాత మాస్టర్ కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకుని ఆ తరువాత మరో ప్రదేశంలో మాస్టర్ ప్రసాదాన్ని అర్పించారు. ఆ తరువాత మరల మాస్టర్ వేదికపైకి విచ్చేసారు. ... తరువాత కొన్ని ప్రసంగాలు జరిగాయి. మాస్టర్ 11.30 వరకూ విశ్రాంతి తీసుకున్న తరువాత వాలంజీ మ్యాన్షన్‌కు వెళ్ళారు.మాస్టర్ సాయంకాలం 6 గంటలకు మరల విచ్చేసి సాయంకాలం సత్సంగ్ నిర్వహించారు. "ఉదయం సగం పని పూర్తి చేసాను, ఇప్పుడు మిగిలిన సగం చేసి పూర్తి చేస్తాను" అన్నారు నాతో.

...ఈరోజు పుస్తకాల అమ్మకాలు మొత్తం 3000 రూపాయలు! మేము 9 గంటలకు ఇంటికి చేరుకున్నాం. మాస్టర్‌తో సమయం గడపటానికి చాలా మంది అభ్యాసులు వచ్చారు. అందరూ చేసిన ఏర్పాట్లను, మాస్టర్ యిచ్చిన సిట్టింగులనూ కొనియాడారు. "ఇదంతా లాలాజీ యొక్క ఉదారత. ఆయన వద్దకు వచ్చినవారెవరూ ఖాళీ చేతులతో ఎప్పుడూ వెళ్ళలేదు" అన్నారు మాస్టర్.

## సిస్టర్స్ స్టడీ గ్రూప్, ఇండోర్, మధ్య ప్రదేశ్

సిస్టర్స్‌లోనూ బ్రదర్స్‌లోనూ అభ్యాసులుగా ఏమీ తేడా లేకపోయినా, ఇరువురూ కూడా జీవితంలో తమ తమ పాత్రలను వేర్వేరుగా నిర్వహించాలి. నిత్యజీవితంలో రకరకాల పరిస్థితులు వస్తూంటాయి, వాటిని పరిష్కరించటంలో ఆధ్యాత్మిక సిద్ధాంతాలను అనుసరించగలగాలి.

ఇటువంటి సమస్యలను గుర్తించి కొంతమంది సోదరీమణులు ప్రతీ మూడవ శుక్రవారం సత్సంగ్ తరువాత ఇటువంటి సాధనకు సంబంధించిన విషయాలను గురించి చర్చించుకోటానికి చొరవ తీసుకుని ఒక కార్యక్రమం ప్రారంభించారు.

మొట్టమొదటి సమావేశం సోదరి కళ ఇంట్లో మార్చి 18 న జరిగింది. ఇరవై మంది సిస్టర్స్ సత్సంగ్‌లో పాల్గొన్నారు. ఆ తరువాత "గురు అండ్ ది గోల్" అనే గ్రంథం నుండి ఒక అధ్యాయం చదివారు. ఆ తరువాత వాళ్ళు శీలనిర్మాణ ప్రాముఖ్యతను కూడా చర్చించారు. మనం జీవితం అంతా కూడా కష్టాలకు దూరంగానూ లేకపోతే సుఖం వెంటా పరుగెడుతూ గడిపేస్తాం. ఇప్పుడు ఆయన మనకు సమయానికి అనుగుణంగా సేవా దృక్పథంతో మెలగమని బోధిస్తున్నారు. సాధనలోని వివిధ అంశాలపై కూడా వారు చర్చించారు. ఈ అభ్యాసుల సమూహం మెల్లగా వికాసం చెంది ఎంతో మందికి లాభదాయకంగా ఉంటుందని ఆశిస్తున్నారు.

## యూత్ సెమినార్ – ముంబై

రెండు రోజుల ఆల్ మహారాష్ట్ర అండ్ గోవా యూత్ కన్వెన్షన్ మార్చి 5 వ తేదీన బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, పన్వేల్‌లో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకూ నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క థీమ్ "ఎస్కేప్ ఫ్రమ్ ది వెబ్ ఆఫ్ ఇల్యూషన్" (ఈ మాయ అనే వల నుండి తప్పించుకోటం). ఈ సమావేశంలో సుమారు 150 మంది పాల్గొన్నారు. ముంబై, పూణేలకు చెందిన ప్రిఫెక్టుల మార్గదర్శకత్వంలో మాస్టర్ బోధనల ఆధారంగా కన్వెన్షన్ మెటీరియల్ తయారు చేసారు. మన మిషన్‌లో ఉన్న యువత యొక్క అసాధారణమైన ప్రతిభ ఈ శిబిరంలో కానవచ్చింది. పూణె నుండి పాల్గొన్న యువత "హు మూవ్డ్ మై ఛీజ్" అనే స్కిట్‌ను ప్రదర్శించారు. "మరుక్షణమే మరణించబోతున్నట్లు జీవించు" అనే స్కిట్‌ను ముంబై యువత ప్రదర్శించారు. సోదరులు సంజెయ్ భాటియా, సంతోష్ శ్రీనివాసన్, శుభాష్ వైద్య తమ అనుభవాలను పంచుకుని పాల్గొన్నవారిని ఉత్సాహపరచారు. గ్రూపు డిస్కషన్లు, ఆత్మావలోకన కార్యక్రమాలు కూడా నిర్వహించటం జరిగింది. శిబిరంలో వాతావరణం భండారా వాతావరణాన్ని పోలి ఉండింది. మాస్టర్ సాన్నిధ్యాన్ని ప్రస్ఫుటంగా అనుభూతి చెందారు. ఇందులో పాల్గొన్న చాలా మంది యువతకు ఈ శిబిరం చాలా మేలు చేకూర్చింది.








## హోటల్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్ విద్యార్ధులకు యిచ్చిన ప్రెజెంటేషన్, వడోదరా, గుజరాత్

గుజరాత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్తులకు, పాండిచెరీ యూనివర్శిటీ, ఎమ్.బి.ఏ. విద్యార్థులకూ కలిపి, ఫిబ్రవరి 26 న, ఒక ఓపెన్ హౌస్ నిర్వహించటం జరిగింది. సహజ మార్గ ధ్యానం–నిర్మలీకరణల గురించి తేలికగా అర్థమయ్యే ఉదాహరణలతో వివరించడం జరిగింది. యువత ఎంతో ఉత్సాహమూ, స్ఫూర్తి కనబరచారు. వాళ్ళూ కాలేజీ జీవితం నుండి బయటపడి నిజ జీవితంలోకి సవాళ్ళతో కూడిన హోటల్ ఇండస్ట్రీలో అడుగిడుతున్న తరుణంలో, వారికి సమతుల్య జీవనం ప్రాముఖ్యత, హృదయాన్ని అనుసరించి జీవించడం అనే అంశాలను గురించి చెప్పడం జరిగింది. విద్యార్తులందరూ కూడా శ్రద్ధగా వక్తలు మాట్లాడుతున్న వాటిపై దృష్టిని పెట్టి విన్నారు, ఆ వక్తలు కూడా యువకులే. అక్కడకు వచ్చిన 92 మందిలో 56 మంది సాధన ప్రారంభించటానికి సుముఖత చూపారు. సహజ మార్గ కరపత్రాలు అందరికీ పంచటం జరిగింది. ఎంతో శక్తి, ఉత్సాహాలతో ఉన్న ఈ యువత తమ శక్తులను సరైన దిశలో పెచ్చిస్తారని ఆశించడమైనది. ఆ సమ్సథ యొక్క డైరెక్టర్ ఈ కార్యక్రమం పట్ల తన ఆనందాన్ని ప్రకటించారు, ఇటువంటి వర్క్‌షాప్‌లు మరిన్ని జరగాలని ఆశించారు.

## తల్లిదండ్రుల బాధ్యత అనే అంశంపై వర్క్‌షాప్, వడోదరా, గుజరాత్

బరోడా హై స్కూల్లో వి.బి.ఎస్.ఇ. వలంటీర్లకు, తల్లిదండ్రులకు ఒక వర్క్‌షాప్ నిర్వహించే అవకాశం లభించింది. గ్రూప్ డిస్కషన్లతో ఈ వర్క్‌షాప్ ప్రారంభించారు – కుటుంబ వాతావరణం, పిల్లలు తల్లిదండ్రుల నుండి ఆశించేది, అలాగే తల్లిదండ్రులు పిల్ల నుండి ఆశించేది, ప్రేమ, క్రమ శిక్షణ, పిల్లల ఉద్వేగాలు, వాతావరణం, వంటి విషయాలపై చర్చలు సాగించారు. ఎదుగుతున్న పిల్లలు, తల్లిదమ్డ్రుల మధ్య ఉండే సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ విషయాలను ఎన్నుకోటం జరిగింది. మన ప్రిఫెక్టు ఒకరు సహజ మార్గ దృష్ట్యా పిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యత గురించి ఒక ప్రసంగం చేసారు. తండ్రిగా తన అనుభవాలను పంచుకుంటూ, మనసు ప్రశాంతంగా ఉంచుకుంటూ, హృదయం తెరుచుకుని ఉండటం వల్ల, తాను ఏ విధంగా సమస్యలను విజయవంతంగా పరిష్కరించగలిగారో చెప్పారు. తల్లిదండ్రులందరూ కూడా, మొత్తం మూడు గంటలూ పూర్తిగా పాల్గొని అక్కడి వలంటీర్లతో చాలా విషయాలు చర్చించారు కూడా. స్కూలు వాళ్ళు ఈ కార్యక్రమాన్ని బాగా అభినందించి, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని భవిష్యత్తులో జరగాలని ఆశించారు.



## "ప్రకృతి, నేను" సమ్మర్ క్యాంప్, బెంగుళూరు

బణశంకరీ ఆశ్రమంలో ఏప్రిల్ 8 నుండి 10 వరకూ, ఏడు నుండి పదిహేను సంవత్సరాల పిల్లలకు, మూడు రోజుల శిబిరం నిర్వహించారు. ఇందులో ఎనభై మంది పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పిల్లలను ప్రకృతిలోని పంచభూతాలుగా అయిదు గ్రూపులుగా చేసారు. ప్రతీ గ్రూపుకూ ఆయా ప్రకృతి యొక్క అంశానికి సంబంధించి గ్రూపు డిస్కషన్లు, ఆర్ట్, క్రాఫ్ట్, ప్రెజెంటేషన్లు వంటి పనులు చేయించారు. ఔషధాలకు సంబంధించిన ఒక ప్రెజెంటేషన్ చూసిన తరువాత మొక్కలపై ఆసక్తిని కనబరచారు పిల్లలు. పంచేంద్రియాల ఆధారంగా రూపొందించిన ఒక ఆట ఆడిన తరువాత పిల్లలు వాటిని మనం ఎంత తక్కువగా వినియోగించుకుంటున్నామో అర్థం చేసుకున్నారు. రెండవ రోజున వాళ్లకి రీసైకిల్, రీయూజ్, రెడ్యూస్ అనే విషయాలను పరిచయం చెయ్యడం జరిగింది. ఒక నిపుణుడు వచ్చి వర్షం నీరును మనం ఏ విధంగా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ చెయ్యవచ్చో సజీవంగా చేసి చూపించి నేర్పించారు. 'వేస్ట్ టు వెల్త్' అనే ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమం పిల్లలను డైరీలు తయారు చెయ్యడం, న్యూస్ పేపర్‌తో ఆకర్షణీయమైన గిన్నెలు, పెన్ స్టాండులు తయారు చెయ్యడం, పాత పెట్ బాటిల్స్‌తో పూలతొట్లు చెయ్యడంలో మునిగిపోయారు. పిల్లలు కుమ్మరి చక్రంతో కుండలు తయారు చెయ్యడాన్ని నేర్చుకుని చాలా ఆనందించారు. దాని తరువాత ట్రెజర్ హంట్, క్విజ్, పప్పెట్ షో, సినిమా.

మూడవ రోజున "అంతరంగ ప్రకృతి" పై దృష్టిని పెట్టారు. ఈ విషయాన్ని వి.బి.ఎస్.ఇ. సిలబస్ లో నుండి తీసి వశదపరచారు, ఆటలు ద్వారా అవగాహన కల్పించారు. పిల్లలు చేసిన పనులను తల్లిదండ్రుల కోసం ఒక ప్రదర్శనగా ఏర్పాటు చేసారు. ఆ తరువాత ప్రతీ గ్రూపులోని పిల్లలు, ప్రేమ, ధీరత్వమూ, సంతృప్తి అనే విలువలను ఆధారంగా చేసుకుని సృజనాత్మకంగా రూపొందించిన స్కిట్‌లను ప్రదర్శించారు.

మొత్తానికి చాలా సరదాగా గడచిన ఈ పిల్లల శిబిరంలో పిల్లలు ఆటల ద్వారా, పనుల ద్వారా, స్కిట్‌ల ద్వారా సూక్ష్మంగా ఎన్నో విలువలను గ్రహించటం జరిగింది.



# వ్యాస రచన సర్టిఫికేట్ల వితరణ

ఢిల్లీ: ఫిబ్రవరి 26 న సోదరులు ఎ.పి. పల్టా (జోన్ ఇన్చార్జ్) 17 మంది జోనల్ స్థాయి విజేతలకి, ఒక జాతీయ స్థాయి విజేతకి బహుమతుల ప్రదానం చేసారు. సోదరులు పల్టా ఇటువంటి కార్యక్రమాలు మెరుగైన భవిష్యత్తుకు ఏ విధంగా విలువలను పెంపొందిస్తాయో వివరించారు. బహుమతి గ్రహీతలు తాము వ్యాసాలు వ్రాసినప్పుడు కలిగిన భావాలను, అనుభవాలను పంచుకుంటూ మిషన్‌కు కృతజ్ఞతలను తెలిపారు.


ఢిల్లీ

మదురై: ఫిబ్రవరి 2 న, 700 కు పైగా అభ్యాసులు, 200 మంది విద్యార్థులు, 100 మంది తల్లిదండ్రులు, అధ్యాపకులూ సమావేశమయ్యారు. మదురై ఈవెనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ అయిన డా.పి. రామ చంద్రన్, శ్రీమతి పద్మా రామచంద్రన్ బహుమతి ప్రదానం చేసారు. ఆల్ ఇండియా రేడియో కి చెందిన ప్రోగ్రాం ఎక్జిక్యూటివ్ శ్రీ అశోక్ గారు ఆధ్యాత్మిక విద్య యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు.


మదురై

ముజఫ్ఫర్‌పూర్: ఫిబ్రవరి 27 న ముజఫ్ఫర్‌పూర్‌లో శ్రీ ఎస్. ఎమ్. రాజు, ఐ.ఎ.ఎస్. ముఖ్య అతిథిగా విచ్చేసారు. టీచర్లు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాళ్ళతో సహా సుమారు 150 మంది ఇక్కడ హాజరయ్యారు. బహుమతి ప్రదానం తరువాత శ్రీ ఎస్. ఎమ్. రాజు, యువతకు ధ్యానం, ఆత్మనిగ్రహం, శీలనిర్మాణం పట్ల అవగాహన కల్పించటంలో సహజమార్గం చేస్తున్న సేవను కొనియాడారు. విద్యార్థులు, టీచర్లు కూడా భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటామని వాగ్దానం చేసారు.


ముజఫ్ఫర్‌పూర్

రోహ్‌తక్: రోహ్‌తక్‌లోని ఎమ్.డి.యూనివర్సిటీ లోని అమ్బేడ్కర్ హాల్లో ఫిబ్రవరి 8 వ తేదీన, వైస్-ఛాన్సలర్ శ్రీ ఆర్.పి. హూడా, శ్రీమతి వేదవతి హూడా ముఖ్య అతిథిలుగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అభ్యాసులు, పిల్లలతో సహా సుమారు 400 మంది హాజరయ్యారు. వ్యాస రచన పైన, వి.బి.ఎస్.ఇ. పైనా, యు.ఎన్.ఐ.సి. పైన, ఎస్.ఆర్.సి.ఎమ్. పైనా, సహజ మార్గం పైనా ప్రసంగాలు జరిగాయి.

ఛండీగఢ్: ఫిబ్రవరి 18 న పంజాబ్ యూనివర్సిటీ లోని గోల్డెన్ జూబిలీ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్ యొక్క డీన్‌ను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి "యువాస్థ: సరైన భవిష్యత్తుకు, ప్రయత్నానికి తగిన తరుణం" అన్నది కేంద్ర విషయంగా తీసుకోటం జరిగింది. బహుమతి ప్రధానం తరువాత చిన్న వీడియో ప్రదర్శన జరిగింది.


ఛండీగఢ్

ఎట్టాంబి: ఫిబ్రవరి 27 న జరిగిన కార్యక్రమంలో ఎనిమిది మంది విజేతలకు సర్టిఫికేట్ల ప్రధానం జరిగింది. ఎంతో మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోదరులు రామన్ భట్టాథిరి పాథ్, సోదరులు నారాయణన్ సర్టిఫికేట్ల వితరణ చేసారు. విద్యార్థులందరూ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. పిల్లల్లో మానవ విలువలను పెంపొందించడంలో మిషన్ పాత్రను తల్లిదండ్రులంతా ప్రశంసించారు.


మీరట్

మీరట్: మీరట్‌లో, స్కూళ్ళు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలూ కలిపి సుమారు 484 సంస్థలు, 16653 మంది మూడు క్యాటగిరీల్లో పాల్గొన్నారు. మూల్యాంకనం చేసిన తరువాత 643 మందికి సర్టిఫికేట్లను ఇవ్వడం జరిగింది. పాల్గొన్న విద్యార్థులందరినీ తమ తమ సంరక్షకులతోనూ, అధ్యాపకులతోనూ ఆహ్వానించటం జరిగింది. ప్రిఫెక్టులు అతిథులకు సహజ మార్గ కరపత్రాలు ఇవ్వడం జరిగింది. ఔత్సాహికులకు సహజ మార్గ సాహిత్యాన్ని అందజేయటం జరిగింది.


సుల్తాన్‌పూర్

ఫిబ్రవరి 20 న సుల్తాన్‌పూర్‌లో 600 మంది విద్యార్థులకు పైగా, వాళ్ళ తల్లిదండ్రులు, సుల్తాన్‌పూర్ జిల్లాలోని 97 కాలేజీల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రామ్మికి హాజరయ్యారు. విద్యార్థులు ఆశ్రమ వాతావరణానికి ఆకర్షితులై మిషన్ గురించి తెలుసుకోటానికి సుముఖత వ్యక్తం చేసారు. ప్రక్క కేంద్రాలయిన అలహాబాదు, వారణాసి, జౌన్‌పూర్ నుండి చాలా మందు=ఇ అభ్యాసులు పాల్గొన్నారు. ఆధ్యాత్మికతలో యువత పాత్ర గురించి డా. షివ్ మోహన్ పాండే ప్రసంగం చేసారు.


షాజహాన్‌పూర్

ఖబ్రవరి 27 న మొరాదాబాద్ ఆశ్రమంలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో 95 స్కూళ్ళ నుండి 180 విద్యార్థులు తమ తల్లిదండ్రులతోనూ అధ్యాపకులతోనూ హాజరయ్యారు. సోదరి నీలం మూడు వ్యాస రచన విషయాలపై మాట్లాడారు. పాల్గొన్నవారికి సోదరులు శ్రవణ్ కుమార్ సర్టిఫికేట్లను వితరణ చేసారు. అతిథులు ఆశ్రమ వాతావరణాన్ని ఆనందించటం, సహజ మార్గం గురించి తెలుసుకోవడం, సాధన ప్రారంభించటానికి సంసిద్ధత ప్రకటించటం గమనించడమైనది.


షాజహాన్‌పూర్

షాజహాన్‌పూర్‌లో ఫిబ్రవరి 27 న ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఈ కేంద్రంలోని 47 విద్యా సంస్థలు పాల్గొన్నాయి. ముఖ్య అతిథి డా. రమా శంకర్ మౌర్యా (ఎ.డి.ఎమ్.) సర్టిఫికేట్ల వితరణ చేసారు. సెంటర్ ఇన్ఛార్జి సంస్థను పరిచయం చేసారు. సోదరులు భగవాన్ దాస్ ఈ వ్యాస రచన కార్యక్రమం యొక్క ఉద్దేశం వివరించారు.


గుల్బర్గా

గుల్బర్గా: ఫబ్రవరి 2 న 50 మంది విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులతోనూ అధ్యాపకులతోనూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సహజ మార్గ పద్ధతి యొక్క మౌలిక అంశాలను సోదరులు ప్రహ్లాద్ పక్‌నీకర్, సీదరులు శ్రీకాంత్ జోషీ, సోదరులు రాజు వివరించారు.



హుబ్లీ

హుబ్లీ: ఫిబ్రవరి 13 న జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధార్వాడ్ జిల్లాకు అదనపు విద్యా కమిషనర్ గా పనిచేస్తున్న శ్రీ వి.ఎ. మచక్‌నూర్, కె.ఎ.ఎస్. ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ తమ శాఖ చెయ్యవలసిన పనిని మనం చేస్తున్నామని ప్రశమ్సించారు. విద్యలో విలువల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సోదరులు డాక్టర్ బర్కోల్ ఈ వ్యాస రచన కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని వివరిస్తూ, ఎదుగుతున్న పిల్లల్లో ఈ భావాలు ఎంతగా ఉపయోగపడతాయో చెప్పారు. సోదరుడు రాజు సహజ మార్గ పద్ధతిని గురించి వివరించారు.


బీదర్

బీదర్: ఫిబ్రవరి 27 న సుమారు 50 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు ఈ సందర్భంగా హాజరయ్యారు. సెంటర్ ఇన్ఛార్జ్ సోదరులు హరిలాల్ చవాణ్ ఈ వ్యాస రచన కార్యక్రమ ఉద్దేశాన్ని తెలియజేస్తి , 2010 వ సంవత్సరంలో దీనికి గొప్ప స్పన్దన లభించిందని చెప్పారు. సోదరులు రాజు సహజ మార్గ ఫిలాసఫీ యొక్క అవసరాన్ని గురించి మాట్లాడారు. విద్యార్థులకు, విద్యాసంస్థలకూ సర్టిఫికేట్లను ఇవ్వడం జరిగింది. పద్దెనిమిది సమ్వత్సరాల వయసు దాటిన విద్యార్థులకు సహజ మార్గ మౌలికాంశాలు అనే చిన్ని పుస్తకాలను పంచిపెట్టారు.

చాలా మంది విద్యార్థులు ఈ వ్యాస రచనకు ఏ విధంగా తయారయ్యారో తమ అనుభవాలను పంచుకున్నారు. శీలం, స్వేచ్ఛ, అత్యాశ, అభిలాష వంటి పదాల గురించి తామెప్పుడూ ఆలోచించనే లేదని చెప్పారు. వాళ్ళు ఈ వ్యాసం వ్రాయటానికి తయారవుతున్నప్పుడు వాటి సరైన అవగాహన ఏ విధంగా కలిగిందో చూస్తే వారికి ఆశ్చర్యం వేసిందన్నారు. తల్లిదండ్రులు కూడా వ్యాస రచనకు ఎన్నుకున్న విషయాలను, మిషన్ చేసే ప్రయత్నాలను హర్షించారు. కొంతమంది సాధన ప్రారంభించటానికి కూడా సుముఖత వ్యక్తం చేసారు.


బళ్ళారి

బళ్ళారి: ఫిబ్రవరి 2 న ఏడు స్కూళ్ళ నుండి 25 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎస్.ఆర్.సి.ఎమ్. గురించిన సంక్షిప్తమైన పరిచయం తరువాత విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఆధ్యాత్మికత పట్ల, విలువల పట్ల వారి మాటల్లో వారికున్న లోతైన శ్రద్ధ కనపడింది.


హుమ్నాబాద్

హుమ్నాబాద్: సోదరులు బక్కా రెడ్డి గారింట్లో పదిహేను మంది అభ్యాసుల సమక్షంలో మార్చి 6 న ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు సర్టిఫికేట్లను పంచటం జరిగింది. ఆధ్యాత్మికత యొక్క అవసరాన్ని గూర్చి సోదరులు శ్రీకాంత్ జోషి సంక్షిప్తంగా మాట్లాడారు.

లక్నో: లక్నో నగరంలోని 95 విద్యాసంస్థల్లో ఈ వ్యాసరచనను నిర్వహించారు. సుమారు 400 మంది, విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులతో సహా, ఫిబ్రవరి 27 న జరిగిన ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. లక్నో యూనివర్శిటీలోని సోషియాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ముఖ్య అతిథిగా విచ్చేసి సర్టిఫికేట్లను అందజేసారు.



## సోదరులు ఎ.పి.దురై పర్యటన, మెంగుళూరు, కర్ణాటక

మిషన్ జాయింట్ సెక్రటరీ అయిన సోదరులు ఎ.పి. దురై ఫిబ్రవరి 24 న మెంగుళూరు పర్యటించారు. ఆయనను కలవటానికి సుమారు 50 మంది అభ్యాసులు సమావేశమయ్యారు. క్రొత్త అభ్యాసులకు సోదరి నళిని ప్రార్ధన అర్ధాన్ని తెలియజేసారు.

ఇక్కడ ఆశ్రమం కోసం భూమిని సేకరించటానికి ఒక కమిటీని ఏర్పాటు చేసారు. దానిలో సోదరులు సుబ్బరాయ పాయ్, ప్రసాద్ కృష్ణ, సోదరి లతా హొళ్ళా, సోదరులు గణేష్, రాధాకృష్ణ ఉన్నారు. సోదరులు దురై వారిని మాస్టరుపై విశ్వాసం ఉంచి పని చెయ్యమన్నారు, వనరులు వాటంతట అవే సమకూరుతాయన్నారు.

సోదరులు దురై ఈ సందర్భంగా పంచుకున్న కొన్ని ఆలోచనలు:

- "మమ్ము ఆ దశకు జేర్చు శక్తివీ, స్వామివీ నీవే" అంటే అర్ధం ఏమిటి. మాస్టరును ఏకైక దైవంగానూ, శక్తిగానూ అంగీకరించి ఆయనపై విశ్వాసం ఉంచితే ధైర్యవంతులు, సాహసవంతులవడమే గాక చివరికి శక్తివంతులైన వారి వత్తిళ్ళకు కూడా తలవంచవలసిన అవసరం రాదు.
- కోపం మంచిదే అవుతుంది, దాన్ని మనపైపే తిప్పుకుంటే, మనలను మనం సరిదిద్దుకోటానికి, మనలోని అపరిపూర్ణతలను నిర్మూలించుకోటానికి కోపం మంచిదే.
- యాచన అంటూ లేదు. యాచించేవాడు తన భిక్షాపాత్రను మాస్టర్ ముందుంచి, ఏమి యాచిస్తున్నాడో కూడా తెలియనిస్థితిలో ఉండి, మాస్టర్ ప్రసాదించినది గ్రహించాలి. యేదీ ఆశించటం ఉండకూడదు. మనం ఈ విధంగా ప్రార్ధించినప్పుడు రక్త-మాంసాలతో ఉన్న మాస్టర్ దైవం నుండి దివ్యశక్తులు గ్రహించడం జరుగుతుంది.
- మాస్టర్ పై సంపూర్ణ విశ్వాసం ఉండీ, "సర్వమూ మీరే చూసుకోవాలి, నేను కేవలం మీ చేతుల్లో పరికరాన్ని" అనే వైఖరితో ఉండాలి. అటువంటి విశ్వాసం పని చెయ్యటానికి అవసరమైన దివ్యశక్తిని గ్రహిస్తుంది.
- సోదరులు దురై మాస్టర్ వ్రాసిన పుస్తకాలను మరల మరల చదువవలసిన అవసరం ఉందని చెప్పారు. సత్సంగుల తరువాత పుస్తక ప్రదర్శన ఉండాలని, అభ్యాసులకు హోమ్ గాదరింగ్స్ నిర్వహించాలని వగైరా విషయాలు చేపట్టాలని నొక్కి చెప్పారు. మాస్టర్ దృష్టిని తమ వైపు ఆకర్షించాలంటే రహస్యం మాస్టర్ పని చెయ్యడమే.

## ఎరుప్పూరులో వివిధ కార్యక్రమాలు – మార్చి 2011

జాయింట్ సెక్రటరీ సోదరులు ఎ.పి.దురై ఆధ్వర్యంలో, చెట్టినార్ యోగాశ్రమంలో 4-5 తారీకుల్లో నిర్వహించిన సెమినార్‌కు తమిళనాడు ప్రిఫెక్టులంతా హాజరయ్యారు.

మార్చి 6 న సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత పూర్తి-రోజు కార్యక్రమంలో గ్రూపు డిస్కషన్లు, ప్రశ్నలూ-సమాధానాలు, ప్రిఫెక్టుల ప్రసంగాలు జరిగాయి.

మాస్టర్ తిరుప్పూరులో తన జన్మదినోత్సవం జరపటానికి నిశ్చయించినందుకు ఆ కార్యక్రమం కోసమ్ ఒక కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీ సభ్యులు చర్చించుకోటానికి మార్చి 9 న సమావేశమయ్యారు. ఒక పరిచయ కార్యక్రమం తరువాత సోదరులు ఉమాశంకర్ బాజ్పాయి, మిషన్ సెక్రటరీ సత్సంగ్ నిర్వహించారు. సభ్యులు డి.జె.పార్క్ వెళ్ళి అభ్యాసులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చెయ్యటానికి, వివిధ డిపార్ట్‌మెంటులకు సంబంధించిన వలంటీర్లతో సంప్రదించారు.

అదే రోజున క్రొత్తగా వచ్చిన అభ్యాసులకు ఎ.టి.పి. కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. చాలా మంది పాత అభ్యాసులు కూడా దీనిలో పాల్గొని క్రొత్త అభ్యాసులతోపాటుగా వారు కూడా లాభం పొందారు.

## నాట్రంపల్లి, తమిళనాడులోని యువతకు ఆత్మావలోకన సమయం

మార్చి 12-13 తేదీల్లో నాట్రంపల్లి ఆశ్రమంలో 85 మంది యువకులకు ఒక కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ మేనేజర్, సోదరులు భరతరాజన్ ప్రసంగించారు. ఆ తరువాత సోదరులు లక్ష్మీనారాయణన్ సహజమార్గంలో యువత పాత్రను గూర్చి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలోని విశేషాల్లో ఒకటి 'ఆత్మ-విశ్లేషణ'. యువత చాలా మంది వివిధ పరిస్థితులను తలచుకుని ఆత్మావలోకనం చేసుకున్నారు. అభ్యాసిగా జ్యోతిష్యం మీద నమ్మకం, ఆధ్యాత్మిక వివాహాలు, సాంప్రదాయాల ప్రాముఖ్యత, వంటి విషయాలు వారిని లోతుగా ఆలోచింప జేసాయి, ఆసక్తిని పెంచాయి, ఆలోచనలను గ్రూపు డిస్కషన్ల ద్వారా పంచుకున్నారు. స్ఫూర్తిదాయకమైన "స్పిరిట్ ఇన్ ది సైట్" అనే ఆనిమేషన్ మూవీతో ఆ రోజు కార్యక్రమాలు ముగిసాయి.

రెండవ రోజు "యువత: సహజ మార్గం యొక్క భవిష్యత్తు" అనే విషయంపై సోదరులు రఘుపతి యిచ్చిన ప్రసంగంతో ప్రారంభమయ్యింది. ఆ తరువాత సోదరులు శ్రీరాం "యిచ్చిన కమిట్మెంట్ ఎలా నిలబెట్టుకోవాలి" అనే అంశంపై ఒక ప్రెజెంటేషన్ యిచ్చారు. సహజ మార్గ మౌలిక అంశాలను గురించి, మిషన్ కార్యకలాపాల గురించిన ఒక క్విజ్‌ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. మధ్యాహ్నం, జీవితంలో పాజిటివ్ థింకింగ్, సంకల్ప శక్తి యొక్క ప్రాముఖ్యతను తెలుపుతీ చూపించిన వీడియో షో మంచి అవగాహనను కల్పించి స్ఫూర్తిదాయకంగా ఉంది. అభ్యాసులు తమ భావాలను పంచుకుంటూ, ఇటువంటి కార్యక్రమాలను సంవత్సరానికి కనీసం రెండు మార్లైనా నిర్వహించాలని, నిర్వాహకౌలను కోరారు.




## బంధాలు, చర్చలు, నైవేలీ హబ్, తమిళనాడు



పుదుచేరిలో మార్చి 20 న నైవేలీ హబ్ లో ఒక గెట్-టుగెదర్ నిర్వహించారు. పుదుచేరి, కడలూరు, విల్లిపురం, నైవేలీ నుండి 100 మంది అభ్యాసులు పాల్గొన్నారు.

పుదుచేరి సెంటర్ వారు "ధ్యానం యొక్క ప్రాధాన్యత", "మిమ్మల్ని మీరు మార్చుకోండి" అనే విషయాలపైన, కడలూరు సెంటరు వాళ్ళు, "మిమ్మల్ని మీరు క్రమశిక్షణలో పెట్టుకోండి" అనే విషయంపైన, విల్లిపురం సెంటర్ వాళ్ళు, "సౌశీల్య నిర్మాణం" పైన, నైవేలీ సెంటర్ వాళ్ళు, "మర్యాద, నైతికత" అనే విషయంపైన ప్రెజంటేషన్లను యిచ్చారు. అన్నీ కూడా చాలా సమాచారాన్ని అందిస్తూ, పాల్గొన్నవారిని ఆలోచింపజేసేవిగా ఉన్నాయి. అన్ని కార్యక్రమాలూ కూడా పరస్పరం మాట్లాడుకునే విధంగానే ఏర్పాటు చేసారు, అందరూ లాభం పొందారు.

ఈ గెట్-టుగెదర్ వల్ల వివిధ కేంద్రాలవారు పరస్పరం తెలుసుకోటానికి, అభ్యాసుల్లో సోదరభావం పెరిగటానికి బాగా దోహదపడింది.

## ధ్యానమందిర ప్రారంభోత్సవం, తిరుత్తురైపూంది, తమిళనాడు



క్రిందటి సంవత్సరం అక్టోబరులో 25 మంది అభ్యాసులతో తిరుత్తురైపూందిలో సహజమార్గం ప్రారంభమయ్యింది. అప్పటి నుండి నిత్యం సత్సంగులూ జరుగుతూనే ఉన్నాయి.

మార్చి 7 వ తేదీన జోన్ ఇన్చార్జ్ సోదరుడు ఎస్. ప్రకాష్ ఈ క్రొత్త ధ్యాన మందిరాన్ని ప్రారంభించారు. నలభై మంది అభ్యాసులు పాల్గొన్నారు. ఒక అభ్యాసి ఇంటి మొదటి అంతస్తుపై ఈ ధ్యానమందిరం ఉన్నది. మార్చి 13 న ఒక ఓపెన్ హౌస్ కూడా నిర్వహించటం జరిగింది. ఇరుగుపొరుగు సెంటర్ల సహకారంతో ఎదుగుతున్న ఈ సెంటర్ ప్రగతిని గమనిస్తే హృదయాన్ని కదిలించే విధంగా ఉఉంది.



## చర్చా కార్యక్రమం, టెంకాశి, తమిళనాడు

ఫిబ్రవరి 27 న టెంకాశిలో యువతకు ఒక చర్చా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ చర్చలో 8 మంది సోదరులు 3 మంది సోదరీమణులు పాల్గొన్నారు. "మిషన్‌ను/సెంటర్‌ను వినియోగించుకుంటూ మనం ఎదగటం ఎలా?" అన్నదే ఈ చర్చనీయాంశం. పాల్గొన్నవారందరూ నిత్యం సాధన చెయ్యడం ద్వారానే ఈ సమతుల్య జీవనం సాధ్యమన్న నిర్ధారణకు అందరూ వచ్చారు. అభ్యాసులందరూ చురుకుగా పాల్గొనడం వల్ల చర్చ ఆసక్తికరంగా బాగా సాగింది.

## ఫంక్షనరీల సమావేశం. గుజరాత్

అహ్మదాబాదు జోనల్ ఆశ్రమంలో, ఏప్రిల్ 9-10 తేదీలలో, నార్త్ జోన్‌కు (జోన్ 6A) కు సంబంధించిన సుమారు 50 మంది కో-ఆర్డినేటర్లు/ఫంక్షనరీల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశ ముఖ్యోద్దేశం, గత ఆర్థిక సంవత్సరం యొక్క జరిగిన పురోగతి ఒక్క పునఃసమీక్ష చేసుకోడం, రానున్న 2011-2012 ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన వికాస కార్యకలాపాల ప్రణాళికలేసుకోటం. ఇవి గాక ఇతర కార్యకలాపాలు, జోన్ లోని ప్రతీ కేంద్రం యొక్క పురోగతికి సంబంధించిన విషయాలపై చర్చించుకోట. ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం.




జోన్ ఇన్చార్జి సోదరులు రాజేష్ అగ్రవాల్ మనం మాస్టరుపై విశ్వాసంతో పని చెయ్యాలనీ, అది మనం చేసే పనిలో ఆత్మవిశ్వాసం, పాజిటివ్ వైఖరుల ద్వారా ప్రతిబింబించాలనీ నొక్కి చెప్పారు. మొదటి సభలో సెంటర్ ఇన్చార్జీలు/సెంటర్ మేసేజర్లు/సబ్ జోనల్ కో-ఆర్డినేటర్లు తమ ప్రెజంటేషన్లను యిచ్చారు. సోదరులు ఎ.పి.దుర్రై, "సంఖ్య, నాణ్యత" అనే విషయంపై యిచ్చిన ప్రసంగం గురించి ప్రతీ గ్రూపు కూడా చర్చించడం జరిగింది.

రెండవ రోజున, వ్యాస రచన కార్యక్రమం, వి.బి.ఎస్.ఎ., ప్రచురనలు, ఐడెంటిటీ కార్డులు, అకౌంట్సు, హోమ్ గాదెరింగులు/ఓపెన్ హౌసులూ, ట్రైనింగు, యువత, ఎఖోస్ న్యూస్ లెటర్ వంటి వివిధ కార్యకలాపాలకు సంబంధించిన జోనల్ కో-ఆర్డినేటర్లు తమ ప్రెజంటేషన్లను ముందుంచారు. తమ తమ రంగాల పనులను గురించి సమర్థవంతంగా వివరించారు. ప్రతీ కార్యక్రమానికీ సంబంధించిన మార్గదర్శక సూత్రాలను ఆయా సంబంధిత ఫంక్షనరీలకు భవిషత్ పునఃసమీక్షకు వీలు కల్పిస్తూ అందజేయడం జరిగింది.

సోదరులు అంకిత్ వ్యాస్, కేజల్ కన్సారా ఈ కార్యక్రమానికి ఆంకర్లుగా వ్యవహరించారు. సోదరులు రాజేష ఈ సమావేశాన్ని ముగిస్తూ, ఈ ఉత్సాహాన్ని సమ్వత్సరం అంతా కొనసాగించాలని, అంతేగాక ఇతర వలంటీర్లలో కూడా ఈ ఉత్సాహాన్ని వ్యాపింపజేయాలనీ పిలుపునిచ్చారు.

# కాంతి కేంద్రం





కోయంబత్తూరు కేంద్రం కార్యరూపం దాల్చింది 1974 ఆర్. ఎస్. పురమ్‌లో ఒక సోదరుని ఇంట్లో ప్రారమ్భమయ్యింది. దీనికి బీజాలు బాబూజీ మహారాజ్ రాకతో 1968 వ సంవత్సరంలోనే పడినా కూడా. ఆదివారమ్ సత్సంగ్ ఆర్.ఎస్. పురం లోని గోల్డ్ మిస్ట్ అపార్ట్‌మెంట్స్ యొక్క పేద్ద బేస్‌మెంట్ హాల్లోకి మార్చడమ్ జరిగింది. అక్కడ సుమారు 200 మమ్ది అభ్యాసులు దాకా సరిపోతారు. ఈ హాలును మే 1991 లో మాస్టర్ ప్రారంభించటం జరిగింది. ప్రారంభోత్సవ ప్రసంగమ్లో మాస్టర్ కోయమ్బత్తూరు కేంద్రం మెల్లగా పురోగమించే విధానాన్ని చూసి విచారం వ్యక్తం చేసారు.

పాలక్కడ్‌కు ఒక గంట ప్రయాణంలో, పశ్చిమ కనుమల మధ్య, నాచిపాళయం గ్రామంలో, 31 ఎకరాల స్థలం, దానిలో 16, ఎకరాలు ఆశ్రమానికి, సేకరించి ఒక పేద్ద అడుగే వేసారు. ఈ భూమిని నవంబరు 1, 2000 న మాస్టర్ రిజిస్టర్ చేసారు.



చాలా విశాలమైన ఆకర్షణీయమైన ధ్యాన మందిరాన్ని జనవరి 5, 2007 లో మాస్టర్ ప్రారంభించారు. ఈ మందిరమ్లో 1000 మంది, దీని వసారాల్లో మరో 500 మంది అభ్యాసులు పడతారు. మాస్టర్ మాళంప్పుజ్జాకు వెళ్ళేప్పుడు, తిరిగి వచ్చేప్పుడు ఇక్కడ విశ్రమైంచటానికి చాలా ఇష్టపడతారు. ఇక్కడ ఎక్కువ సమ్ఖ్యలో చెట్లు నాటి అవి బాగా పెరగటమ్ మూలాన, చుట్టూ ఉన్న అభ్యాసుల కాలనీకి ఒక పచ్చని ద్వీపంలా తయారయ్యింది.




ఇక్కడ మాస్టర్ యిచ్చిన ఒక ప్రసంగంలో "ముందు మాస్టరును ప్రేమించండి, ఆ తరువాత ధ్యానం చెయ్యండి, క్లీనింగ్ చేసుకోండి, ఎందుకంటే అది మీరు చెయ్యాలని చెప్పారు కాబట్టి. నేను వ్యక్తిగతంగా ధ్యానం మన లక్ష్యానికి చేరుస్తుందని నేననుకోను, ఎందుకంటే భారతదేశ ఆధ్యాత్మిక చరిత్ర ప్రకారం, కొన్ని వేల సమ్వత్సరాలు ధ్యానం చేసినవాళ్ళున్నారు కాని వారు చేరలేకపోయారు. ఇది నేను బాబూజీని అడిగాను. అప్పుడు బాబుజీ, "నువ్వు చెప్పినది నిజమే" అన్నారు. "మరి మీకు అన్నీ తెలిసినప్పుడు మళ్ళి మీరు ధ్యానం ఎందుకు నిర్దేశిస్తున్నారు?" అని ప్రశ్నించాను. "విధేయత. జనంలో విధేయత పెమ్పొందించటం కోసం" అన్నారు బాబూజీ."



25 మంది సభ్యులతో చిన్నగా ప్రారంభమైన ఈ కేంద్రం ఇప్పటికీ 450 మందికి పెరిగింది. ఇక్కడ బుధవారమ్ సత్సంగులు 9 చోట్ల జరుగుతాయి. డార్మిటరీ, అభ్యాసులకు హాస్టల్ వసతి, మాస్టర్ కార్యాలయం వంటి ఇతర నిర్మాణాలు వచ్చే దిశలో ఉన్నాయి. మాస్టర్ ఒకసారి, ఈపాటికి సుమారు 2000 మంది అభ్యాసులు ఉండి ఉండాలి అన్నారు. ఈ కేంద్రంలోని అభ్యాసులు, ప్రిఫెక్టులూ శ్రద్ధగా చేసే ప్రయత్నాలతో మాస్టర్ చేసిన ఈ సమ్కల్పం త్వరలోనే సిద్ధిస్తుందని ఆశించడమైనది.

**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.